రుద్రంగి: చిన్నారులకు అక్షరాభ్యాసం చేయిస్తున్న అంగన్‌వాడీ ఉపాధ్యాయులు

అంగన్‌వాడీ కేంద్రాల్లో అక్షరాభ్యాసం

వేములవాడ, జూలై 20: అమ్మ మాట-అంగన్‌వాడీ బడిబాట కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణంలోని జగిత్యాల బస్టాండ్ ఏరియాలో గల అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించారు. చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలని కాలనీలో ప్రచారం చేశారు. ఇక్కడ అంగన్‌వాడీ సూపర్‌వైజర్ కనకమ్మ, టీచర్ శోభారాణి, ఆయా విజయ, తదితరులు ఉన్నారు.

కోనరావుపేట, జూలై 20: మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో అమ్మబాట-అంగన్‌వాడీ బడి బాట కార్యక్రమంలో చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఇక్కడ ఎంపీడీవో రామకృష్ణ, సూపర్‌వైజర్ గంగలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు నర్మద, పద్మ, అరుణ, హెచ్ ఎంలు రాజేశం, మదన్‌లాల్ ఉన్నారు.

రుద్రంగి, జూలై20: మండల కేంద్రంలో అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. ఇక్కడ అంగన్‌వాడీ టీచర్లు గడప జ్యోతి, కొమురె మంజుల, ఏ సరిత, ఎస్ అనసూయ, ఏ కవిత, టీ శారద ఉన్నారు.

తప్పుడు పత్రాలతో విరాసత్

చందుర్తి, జూలై 20: తప్పుడు పత్రాలు సృష్టించి విరాసత్ చేశారని బండపల్లి మాజీ ఎంపీటీసీ గడ్డం రణధీర్‌రెడ్డి ఆరోపించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. తహసీల్ కార్యాలయం నుంచి విడుదలైన బీ/569/2018 ప్రొసీడింగ్ ద్వారా అయిన విరాసత్ కోసం దరఖాస్తు చేసిన పత్రాలను జిరాక్స్ రూపంలో ఇవ్వాలని కార్యాలయంలో కోరగా, ఫైల్‌లేదని చెబుతున్నారన్నారు. తప్పుడు పత్రాలతో పట్టాలు చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. ఉన్నతాధికారులు స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయమై తహసీల్దార్‌ను వివరణ కోరగా, సదరు ఫైల్ లేకపోవడంతో జిరాక్స్ పత్రాలు ఇవ్వలేదన్నారు.

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా చెర్లపల్లి రామకృష్ణ S/o. దత్తా దిగంబర్ R/o. బద్ది పోచమ్మవాడ వేములవాడ టౌన్ & మం|| రాజన్న సిరిసిల్ల జిల్లా గారు మార్టగేజ్ లోను నిమిత్తము రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో 194 చ.గ.లలో గల RCC గృహము నెం.8-1-32, గల దానిని NIDO HOME FINANCE LTD కరీంనగర్ బ్రాంచ్ గారికి తనఖా పెట్టుటకు దరఖాస్తు సమర్పించియున్నారు. లోగడ చెర్లపల్లి రామకృష్ణ గారు ఇట్టి ఇంటి ప్లాటును అద్దెంకి సురేష్ S/o. శంకరయ్య & శీలం శ్రీనివాస్ S/o. లింగయ్య ఇద్దరి నివాసం వేములవాడ రాజన్న సిరిసిల్ల జిల్లా గారల నుండి రిజిస్టర్డ్ విక్రయ దస్తావేజు నెం. 1789/2018 ద్వారా ఖరీదు చేసినారు. ఇట్టి డాక్యుమెంటు యొక్క ఒరిజినల్ లింకు డాక్యుమెంటు రిజిస్టర్డ్ విక్రయ దస్తావేజు నెం.7165/2015 గల దస్తావేజు పోయినదని చెర్లపల్లి రామకృష్ణ గారు తెలిపినారు. కావున ఇట్టి దస్తావేజు పై గాని లేదా పై ప్రాపర్టీ పై గాని ఎవరికైనా అభ్యంతరములు ఉన్న యెడల వ్రాత పూర్వక ఆధారాలతో (7) రోజులలో క్రింది చిరునామాలో గల వారికి తెలుపగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి సదరు లోను మంజూరు విషయంలో "NIDO HOME FINANCE LTD" కరీంనగర్ బ్రాంచ్ వారు ప్రొసీడుకాగలరు.

ఇట్లు: సాన చంద్రమోహన్
అడ్వకేట్ (TS/138/1995) ప్లాట్ నెం.303, శ్రీసాయి ఎవెన్యూ ముకరంపుర, కరీంనగర్.
సెల్ :9666077777, 9141499999

నమస్తే తెలంగాణ CLASSIFIED

OLD AGE HOME

★ఒమేగా హోంకేర్: వంట, ఇంటిపని, వృద్ధులకు, పేషెంట్లను, చిన్నపిల్లలను 24 గం|| చూసుకొనుటకు మీ ఇంటివద్దకే Sr. కేర్‌టేకర్స్‌ని పంపబడును, హైదరాబాద్. 8977639664, 8977639665.
NT-325766-All

PASSPORT LOST

★MANDADY MAHIPAL REDDY, S/o. RAMAKRUSHNA REDDY, H.No: 1-2/1, Mustipally, Siricilla mandal, Rajanna Siricilla Dist, my Passport F5699028 Lost Travelling from Siricilla to Mustipally any Find place call me. Cell: 9029004440.
NTK-0000

PLOT FOR SALE

★YTDA Final Approved 92 Acres Mega Venture @ Bhuvanagiri Town Open Plots for Sale. Opp: Viver Hotel & Collectorate Building 100, 60, 40, 30 All CC Roads & Beautiful Parks, Avenue Plantation, Bank Loans AVL. 9949997199 / 9440415567 / 9866863131.
NT-327686

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571

వర్షం.. హర్షం

- జిల్లా వ్యాప్తంగా ముసురు
- సంబురపడ్డ అన్నదాతలు
- సాగు పనుల్లో బిజీబిజీ

వేములవాడ రూరల్: హన్మాజీపేటలో నక్కవాగు ప్రవాహం

రాజన్న సిరిసిల్ల, జూలై 20 (నమస్తే తెలంగాణ): జిల్లా వ్యాప్తంగా శనివారం వర్షం పడడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఉదయం నుంచి మొదలైన ముసురు రోజంతా కురిసింది. వర్షం పడడంతో అన్నదాతలు సంబురపడుతున్నారు. వరి నాట్లు వేసే పనుల్లో బిజీబిజీగా ఉన్నారు. జిల్లా వ్యాప్తంగా 3మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. సిరిసిల్లలో 3.6, వేములవాడలో 4.2, వేములవాడ రూరల్‌లో 3.4, రుద్రంగిలో 3.8, చందుర్తిలో 2.6, కోనరావుపేటలో 2.5, వీర్నపల్లిలో 2, ఎల్లారెడ్డిపేటలో 2.4, గంభీరావుపేటలో 2.3, ముస్తాబాద్‌లో 2.5 తంగళ్లపల్లిలో 1.6, ఇల్లంతకుంటలో 4.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

వేములవాడలో నాలుగు సెంటీమీటర్లు..

వేములవాడ, జూలై 20: వేములవాడ పట్టణంలో నాలుగు సెంటీమీటర్ల వర్షపాతం నమోదైందని గణాంకాధికారి వెంకటరమణ తెలిపారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు జల్లులు మాత్రమే కురవడంతో వాతావరణం చల్లబడింది.

రాజన్న ఆలయం ముందు కురుస్తున్న వర్షం

మురిసిన రైతన్న

కోనరావుపేట, జూలై 20: మండల వ్యాప్తంగా ముసురు పడింది. శనివారం వేకువజాము నుంచే చిరుజల్లులతో కూడిన వాన మొదలై రాత్రి వరకు అలాగే కురిసింది. దీంతో పత్తి మొక్కలకు వర్షం ఊపిరిపోయగా, వరినాట్లు వేసేందుకు రైతులకు అనుకూలంగా మారింది. వర్షం ఇలానే కురిస్తే చెరువులు, కుంటలలో నీరు చేరి వరి పంటలను పూర్తి స్థాయిలో సాగు చేయవచ్చని రైతులు మురిసిపోతున్నారు.

పారుతున్న వాగులు

వేములవాడ రూరల్, జూలై 20: వేములవాడ, వేములవాడ రూరల్ మండలంలో ఉదయం నుంచి కురుస్తున్న వర్షానికి వాగులు ప్రవహిస్తున్నాయి. హన్మాజీపేట నక్కవాగుతోపాటు ఒర్రెలు ఉధృతంగా పారుతున్నాయి. హన్మాజీపేట నక్కవాగు ప్రవాహంతో రాకపోకలు ఇబ్బందులు తలెత్తాయి. కోనరావుపేట మండలానికి వేళ్లే రైతులు మారుపాక, మంగళపల్లి, లింగంపల్లి మీదుగా వెళ్తున్నారు. నక్కవాగు వద్ద పోలీస్ సిబ్బంది బందోబస్తు చేపట్టారు.

ఎస్సారార్‌కు స్వల్ప ఇన్‌ఫ్లో

బోయినపల్లి, జూలై 20: బోయినపల్లి మండలం మాన్వాడలోని శ్రీ రాజరాజేశ్వర జలాశయానికి స్వల్ప ఇన్‌ఫ్లో వస్తున్నది. శనివారం మధ్యాహ్నం వరకు 236 క్యూసెక్కుల వరద వచ్చినట్లు ప్రాజెక్టు ఇంజినీరింగ్ అధికారులు తెలిపారు. ప్రస్తుతం జలాశయంలో 27.54 టీఎంసీ గానూ 5.57టీఎంసీలు నిల్వ ఉన్నట్లు వారు చెప్పారు.

వీర్నపల్లి: గర్జనపల్లిలో మాట్లాడుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు

సార్లు లేకపాయే.. పిల్లల్ని ఎట్లా పంపేది?

- సమావేశంలో విద్యార్థుల పేరెంట్స్ నిరసన

వీర్నపల్లి, జూలై 20: పాఠశాలలో ఉపాధ్యాయులు లేకపాయె.. తమ పిల్లలను బడికి ఎట్లా పంపేది.. అంటూ విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గర్జనపల్లి పాఠశాలలో శనివారం ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో సరిపడా ఉపాధ్యాయులు లేకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పాఠశాల ప్రారంభమై రెండు నెలలు దాటినా.. ఇంత వరకు గణిత, ఆంగ్ల, భౌతికం బోధించే ఉపాధ్యాయులు లేరన్నారు. దీంతో చాలా మంది విద్యార్థులు వేరే బడికి వెళ్లారన్నారు. దూర ప్రాంతాల్లోని బడికి వెళ్లలేక నిరుపేద విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని వాపోయారు. వారు నష్టపోకుండా తాత్కాలికంగా సర్దుబాటు చేయాలన్నారు. ఈ విషయమై ఇన్‌చార్జి హెచ్ఎం ప్రేమ్‌సాగర్‌ను వివరణ కోరగా, రెగ్యూలర్ ఉపాధ్యాయులు దసరా నాటికి వస్తారని తెలిపారు. సమస్యను పై అధికారులను విన్నవించానని చెప్పారు.

ఆవునూర్‌లో పేరెంట్స్ మీటింగ్

ముస్తాబాద్, జూలై 21: ఆవునూర్ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థుల తల్లిదండులతో ఉపాధ్యాయులు సమావేశమయ్యారు. విద్యార్థుల పురోగతి, ప్రభుత్వ ప్రోత్సాహం, దాతలు అందించిన సౌకర్యాలు, విద్యా సామగ్రి వసతులపై విద్యార్థుల తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు వివరించారు. ప్రతిరోజూ పిల్లలను పాఠశాలకు పంపడం.. ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు, హోంవర్క్ ఇంటి వద్ద చేస్తున్నారా..? లేదా..? అని తల్లిదండ్రులు నిత్యం గమనించాలని కోరారు. అనంతరం బాసర ట్రిపుల్ ఐటీలో సీటు పొందిన రోడ్డ చైతాలి, మచ్చ వర్షిణిని సన్మానించారు.

సర్కారు బడుల బలోపేతానికి కృషి చేయాలి

చందుర్తి, జూలై 20: ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రధానోపాధ్యాయురాలు వేముల సుజాత పిలుపునిచ్చారు. ఇంటింటా చదువుల పంట కార్యక్రమంలో భాగంగా శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో పేరెంట్ టీచర్ సమావేశం ఏర్పాటు చేశారు. పిల్లల చదువు విషయంలో తల్లిదండ్రులు శ్రద్ధ వహించి స్టడీ కార్నర్‌ను ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. ఆన్‌లైన్ బోధనను పిల్లలు చక్కగా విని, నేర్చుకునేలా తోడ్పాటునందించాలని పలు సూచనలు చేశారు.

ముదిరాజ్ సంఘ మండల కార్యవర్గం ఎన్నిక

నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు

వీర్నపల్లి, జూలై 20: ముదిరాజ్ సంక్షేమ సంఘం మండల కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సుతారి మల్లేశం, ఉపాధ్యక్షులుగా దూది రాములు, జజ్జరి చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శిగా పెడతనపల్లి శేఖర్, కోశాధికారిగా అబ్బనవేణి తిరుపతి, ముఖ్య సలహాదారుగా బొజ్జ కనకరాజు, పిట్టల ముత్యంతోపాటు పలువురు సభ్యులుగా ఎన్నికయ్యారు. ఇక్కడ సభ్యులు తౌటు అజయ్, పని నర్సింగం, నూనె రాజు, అబ్బనవేణి సంతోష్, అబ్బనవేని దేవయ్య, పని కృష్ణ, కోతి దేవరాజు, తదితరులు ఉన్నారు.

వీటీడీఏ నుంచి మా గ్రామాలను తొలగించండి

వేములవాడ రూరల్, జూలై 20: వీటీడీఏ పరిధి నుంచి తమ గ్రామాలను తొలగించాలని ముంపు గ్రామాల ప్రజాప్రతినిధులు శనివారం వేములవాడ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ, ముంపు గ్రామాలైన రుద్రవరం, అనుపురం, శాభాష్‌పల్లి, కొడుముంజ, చీర్లవంచ, చింతల్‌ఠాణతోపాటు మారుపాక, చంద్రగిరి గ్రామాలను గతంలో వీటీడీఏ పరిధిలోకి తీసుకువచ్చారన్నారు. దీంతో తమ గ్రామాల్లో ఇంటి పర్మిషన్, పన్నులు అధికంగా వసూలు చేయడంతో తాము తీవ్రంగా నష్టపోతున్నామని వాపోయారు. వెంటనే తమ గ్రామాలను వీటీడీఏ పరిధి నుంచి తొలగించాలని కోరారు. ఇక్కడ ప్రజాప్రతినిధులు పిల్లి కనకయ్య, ఎర్రం ఆగయ్య, ఊరడి రాంరెడ్డి, కత్తి కనకయ్య, దేవరాజు, స్వామి, మల్లేశం, భూమయ్య, మల్లేశం, తదితరులు ఉన్నారు.

'శుభోదయ'లో గ్రీన్ డే

సిరిసిల్ల రూరల్, జూలై 20: తంగళ్లపల్లి మండలం కేంద్రంలోని సరస్వతి, శుభోయం పాఠశాలలో శనివారం గ్రీన్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. మొక్కల పెంపకం, వాటి ఉపయోగంపై కరస్పాండెంట్ శ్రీనివాస్ యాదవ్ వివరించారు. ఇక్కడ ప్రిన్సిపాల్ మాధవిలతారెడ్డి, పద్మశ్రీ సందీప్ వాణి, సరిత, కీర్తన, సౌజన్య, సౌమ్య, వనిత ఉన్నారు.

కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

వేములవాడ టౌన్, జూలై 20: రాష్ట్ర ప్రభుత్వం కళాకారులను ఆదుకోవాలని జిల్లా కళాకారుల జేఏసీ చైర్మన్ ఎల్ల పోశెట్టి కోరారు. కళాకారుల జేఏసీ కమిటీ ముఖ్య కళాకారుల అత్యవసర సమావేశం శనివారం కార్యాలయంలో ఏర్పాటు చేయగా, పోశెట్టి మాట్లాడారు. ప్రస్తుతం కళాకారుల కుటుంబాలు రోడ్డున పడ్డాయని, రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన వృద్ధ కళాకారులకు పింఛన్లు, రెండు గదులు ఇండ్లను తెలంగాణ ఉద్యమ కళాకారులను గుర్తించి నెలకు రూ.20వేల గౌరవ వేతనం అందించాలని కోరారు. ఇక్కడ జిల్లా సమాఖ్య గౌరవాధ్యక్షుడు బోడ్డు రాములు, జిల్లా అధ్యక్షుడు సావనపల్లి శ్రీనివాస్, కార్యదర్శి వారాల దేవయ్య, సమాఖ్య కోశాధికారి బుర్రి శంకరయ్య, లక్ష్మీ నారాయణ, రాజేశంగౌడ్, రమేశ్, బాలు, సత్తిరెడ్డి, ఉన్నారు.

ఘనంగా గురు పూజోత్సవం

వేములవాడ టౌన్, జూలై 20: శిశుమందిర్ పాఠశాలలో గురు పూజోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల పూర్వాచార్య చంద్రగిరి దాశరథిశర్మ దంపతులను ప్రధాన ఆచార్యుడు చిలుక గట్టు, ఆచార్య బృందం, మాతాజీలు సన్మానించారు. ఇక్కడ పాఠశాల సమితి, కమిటీ సభ్యులు గర్గకుర్తి వెంకటేశ్వర్లు, విశ్రాంత ఉపాధ్యాయులు నరహరి, గంప రమేశ్ ఉన్నారు.

జీపీ కార్మికులకు ₹18వేలు అందించాలి

కలెక్టరేట్, జూలై 20: రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికులకు నెలకు ₹18 వేలు అందించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కోడం రమణ డిమాండ్ చేశారు. తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్, వర్కర్స్ యూనియన్ సీఐటీయూ జిల్లా కమిటీ సమావేశం బీవైనగర్‌లోని అమృతలాల్ శుక్లా కార్మిక భవన్ సీఐటీయూ జిల్లా కార్యాలయంలో అధ్యక్షుడు మల్యాల నర్సయ్య అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ సందర్భంగా కోడం రమణ మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ కార్మికులకు నెలల తరబడి రావాల్సిన వేతనాలు అందించాలని ఆందోళనలు చేయగా, ప్రభుత్వం ₹150కోట్లు విడుదల చేసిందన్నారు. జిల్లాలో 736మంది కార్మికులకు ₹4.19కోట్ల పెండింగ్ బకాయిలు విడుదల అయ్యాయని, వెంటనే ఈ నిధులను కార్మికుల అకౌంట్లలో జమ చేయాలని కోరారు.

'ప్రజా పాలన' సేవా కేంద్రాన్ని

సద్వినియోగం చేసుకోవాలి

- కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా
- ప్రజాపాలన సేవా కేంద్రం పరిశీలన

ప్రజా పాలన సేవా కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా

కలెక్టరేట్, జూలై 20: ప్రజల సౌకర్యార్థం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో ఏర్పాటు చేసిన ప్రజా పాలన సేవా కేంద్రాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా పిలుపునిచ్చారు. శనివారం ఆయన ప్రజా పాలన సేవా కేంద్రాన్ని పరిశీలించి, మాట్లాడారు. వివిధ పనుల నిమిత్తం, సమస్యలు విన్నవిస్తూ అర్జీలు సమర్పించేందుకు అనునిత్యం కలెక్టరేట్‌కు వచ్చేవారి కోసం ప్రజా పాలన సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. అలాగే మున్సిపల్ పట్టణాలతో పాటు, అన్ని మండల కేంద్రాలలోని ఎంపీడీవో కార్యాలయాల్లోనూ ఈ సేవా కేంద్రాలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. ఉచిత విద్యుత్, సబ్సిడీ గ్యాస్ సిలిండర్ పొందలేకపోతే అర్హులైన దరఖాస్తుదారులు ప్రజా పాలన కేంద్రాల్లో లోటుపాట్లను సరిచేసుకోవచ్చని తెలిపారు. ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5గంటల వరకు ఈ సేవా కేంద్రాలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. డేటా సవరణ కోసం వచ్చే దరఖాస్తుదారులు తమ వెంట రేషన్ కార్డ్, ఆధార్‌కార్డు, విద్యుత్ సర్వీస్ కనెక్షన్ నంబర్, గ్యాస్ కనెక్షన్ నంబర్, ఎల్‌పీజీ కస్టమర్ ఐడీ, మొబైల్ నంబర్ వెంట తీసుకురావాలని సూచించారు. కలెక్టర్ వెంట డీపీఆర్వో శ్రీధర్, ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

సిరిసిల్లలో వన మహోత్సవం

సిరిసిల్ల రూరల్, జూలై 19: వన మహోత్సవంలో భాగంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని రెండో బైపాస్ రోడ్డులో మున్సిపల్ చైర్పర్సన్ జిందం కళ, కౌన్సిలర్లు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ, ప్రతిఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలని కోరారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన హరితహారంతో రాష్ట్రంలో గ్రీనరీ పెరిగిందన్నారు. ఈ మేరకు పెద్దూరు శివారులోని కస్తూర్బాగాంధీ విద్యాలయ ఆవరణల విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఇక్కడ మున్సిపల్ కమిషనర్ లావణ్య, కౌన్సిలర్లు లింగంపల్లి సత్యనారాయణ, అడ్డగట్ల మాధవి, మురళి, గెంట్యాల శ్రీనివాస్, కల్లూరి రాజు, దిడ్డి మాధవి, అర్బన్ బ్యాంక్ వైస్ చైర్మన్ అడ్డగట్ల మురళి, తదితరులు ఉన్నారు.

వీధి కుక్కలను నియంత్రించండి

వేములవాడ, జూలై 20: మున్సిపల్ పరిధిలో వీధి కుక్కలను నియంత్రించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కడారి రాములు శనివారం కమిషనర్ అన్వేశ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ, పట్టణంలో వీధి కుక్కలతో చిన్నారులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఇప్పటికే చాలామందిపై దాడి చేశాయని తెలిపారు. వెంటనే వీధి కుక్కలను నియంత్రించాలని కోరారు. ఇక్కడ సీపీఐ నేతలు దేవరాజు, క్రాంతి ఉన్నారు.

అప్రమత్తతతోనే ప్రమాదాలకు చెక్

ముస్తాబాద్, జూలై 20: వర్షాకాలం నేపథ్యంలో ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉంటేనే విద్యుత్ ప్రమాదాలు జరుగవని సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి పేర్కొన్నారు. విద్యుత్ ప్రమాదాలు నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై శనివారం ఆయన మండల కేంద్రంలోని సెస్ కార్యాలయంలో అవగాహన కల్పించారు. తడిసిన చేతులతో స్టార్టర్లు, మోటార్లు ముట్టుకోవద్దన్నారు. విద్యుత్ ప్రధాన లైన్‌కు తగిలే చెట్లు, ఇంట్లోని స్విచ్‌బోర్డులను తడి చేతులతో ముట్టుకొవద్దన్నారు. ఉరుములతో వర్షం పడేటప్పుడు డిష్ కనెక్షన్, టీవీ, ఫ్రిడ్జ్, కంప్యూటర్ స్విచ్‌లు ఆఫ్ చేయాలన్నారు. లేకపోతే షార్ట్ సర్క్యూట్ అయి అవి కాలిపోయే ప్రమాదం ఉందన్నారు.

సర్కారు బడికి సాయం

ఇల్లంతకుంట, జూలై 20: జంగంరెడ్డిపల్లిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆధునీకరణకు గ్రామస్తులు చేయూతనందిస్తున్నారు. శనివారం పాఠశాలలో డిజిటల్ క్లాస్, ఆక్వా ప్రెష్ ఆర్వో ప్లాంట్, స్మార్ట్ టీవీని ప్రారంభించారు. పాఠశాలలో మౌలిక సవతుల కోసం దాతల సాయంతో ఇప్పటి వరకు రూ.76వేలు హెచ్ఎం సత్యంకు అందించామని మాజీ సర్పంచ్ తూంకుంట శ్రీలత తెలిపారు. ఆర్థిక సాయం చేసిన తూంకుంట నరేందర్‌రెడ్డి, మందచక్రధర్‌రెడ్డి, ఒల్లాల శ్రీనివాస్‌ను గ్రామస్తులు అభినందించారు. అనంతరం వన మహోత్సవం లో భాగంగా పాఠశాలలో మొక్కలు నాటారు.

రోడ్డుపై గుంతల పూడ్చివేత

ఎల్లారెడ్డిపేట, జూలై 20: ఇటీలవ కురిసిన వర్షాలతో దుమాల శివారులోని రాపెల్లి వాగు బ్రిడ్జి సమీపంలో గుంతలు పడ్డాయి. ఈ రోడ్డుపై వెళ్లేందుకు వీర్నపల్లి అటవీ గ్రామాల ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. ఈ క్రమంలో ఆర్‌బీఎస్ మాజీ అధ్యక్షుడు రాధారపు శంకర్ స్పందించారు. రోడ్డుపై పడిన గుంతల్లో ఎక్స్‌కవేటర్ సాయంతో మట్టి, కంకర పోయించి పూడ్చివేశారు. సొంత ఖర్చులతో గుంతలను పూడ్చి వేయించిన శంకర్‌కు వాహనదారులు కృతజ్ఞతలు తెలిపారు.

చిన్న ఆలయాల ఉద్యోగులను అనుమతించవద్దు

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు రాజన్న ఆలయ ఉద్యోగుల వినతి

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేస్తున్న రాజన్న ఆలయ ఉద్యోగులు

వేములవాడ, జూలై 20: చిన్న దేవాలయాల నుంచి ఉద్యోగులు రాజన్న ఆలయానికి డిప్యూటేషన్‌పై వచ్చే విధానాన్ని ప్రభుత్వపరంగా అనుమతించవద్దని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను వేములవాడ రాజన్న ఆలయ ఉద్యోగులు శనివారం వినతి పత్రం అందజేశారు. అగ్రహారం ఆంజనేయస్వామి ఆలయం నుంచి జూనియర్ అసిస్టెంట్ వేములవాడ రాజన్న ఆలయానికి వచ్చేందుకు దరఖాస్తు చేసుకున్నారని, ఇలా చిన్న ఆలయాల ఉద్యోగులను అనుమతించవద్దని కోరారు. చిన్న దేవాలయాల నుంచి రాజన్న ఆలయానికి అనుమతిస్తే పదోన్నతులు, తదితర అంశాల్లో ఇబ్బందులు తలెత్తుతాయని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా దేవాలయ ఉద్యోగుల బదిలీలు ప్రభుత్వం కసరత్తు చేస్తోందని, బదిలీలపై పునరాలోచించి నిలిపివేయాలని కోరారు. ఇక్కడ రాజన్న ఆలయ ఉద్యోగుల సంఘం గౌరవాధ్యక్షుడు సిరిగిరి శ్రీరాములు, ప్రధాన కార్యదర్శి కూరగాయల శ్రీనివాస్, ఉద్యోగులు శ్రీనివాస్, గౌతమ్, వెంకటేశ్, శ్యామ్, రాజు, గిరి ఉన్నారు.

పెండింగ్ బిల్లులు ఇప్పించండి

వేములవాడ రూరల్, జూలై 20: గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం పెట్టిన ఖర్చులు, పెండింగ్ బిల్లులను ఇప్పించాలని కోరుతూ శనివారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను మాజీ సర్పంచుల సంఘం జేఏసీ సభ్యులు కలిసి వినతి పత్రం అందజేశారు. పెండింగ్ బిల్లులు విడుదల చేసి, తమ బాధలు తీర్చాలని కోరగా, ప్రభుత్వ విప్ సానుకూలంగా స్పందించారు. ఈ సమస్యను సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఇక్కడ మాజీ సర్పంచుల జేఏసీ అధ్యక్షుడు అక్కెనపల్లి కరుణాకర్, ఉపాధ్యక్షుడు శివజ్యోతి, ప్రధాన కార్యదర్శి దుమ్మ అంజయ్య, ఊరడి రాంరెడ్డి, సిరికొండ శ్రీనివాస్, తర్రె మనోహర్, ఏశ తిరుపతి, జైపాల్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

ఆది శ్రీనివాస్‌కు ఆత్మీయ సన్మానం

గంభీరావుపేట, జూలై 20: మండల కేంద్రంలో మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ఫంక్షన్‌హాల్‌లో ప్రభుత్వ విప్‌ను సంఘ సభ్యులు సత్కరించారు. అనంతరం కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని ఆయన సందర్శించారు. ఆయన వెంట సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి, మున్నూరుకాపు సంఘ జిల్లా అధ్యక్షుడు దేవయ్య, మండలాధ్యక్షుడు కూర సురేశ్, నాయకులు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు, తదితరులు ఉన్నారు.

ఉపాధ్యాయురాలి సస్పెన్షన్

రాజన్న సిరిసిల్ల, జూలై 20 (నమస్తే తెలంగాణ)/కలెక్టరేట్: అనుమతి లేకుండా విధులకు గైర్హాజరైన ఉపాధ్యాయురాలిని కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా సస్పెండ్ చేశారు. శనివారం ఆయన జిల్లా కేంద్రంలోని గీతానగర్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల రికార్డులను పరిశీలించారు. అనుమతి లేకుండా విధులకు గైర్హాజరైన స్కూల్ అసిస్టెంట్ (మ్యాథ్స్